ఆడబిడ్డలకు బతుకమ్మ శుభాకాంక్షలు

మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్

మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 1: ఆడబిడ్డలకు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ మంగళవారం బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఆడబిడ్డలందరూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి ఆమె బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి : జీఎం జాన్ ఆనంద్

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జీఎం జాన్ ఆనంద్

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 1: బతుకమ్మ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జేకే కాలనీలోని సింగరేణి గ్రౌండ్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్టేజీ పనులను ఆయన పరిశీలించారు. ఈ నెల 10న సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ ఆటాపాట వేడుకలకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. జీవీ మోహన్‌రావు, రవికుమార్, నాగరాజు నాయక్, పవన్‌కుమార్, వెంకటేశం, సాయి స్వరూప్ పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తి వివరాలు వెల్లడించిన జీఎం

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 1: ఇల్లెందు ఏరియా బొగ్గు ఉత్పత్తి వివరాలను ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ వెల్లడించారు. మంగళవారం జీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్‌కు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 2.58 లక్షల టన్నులకు 3.18 లక్షల టన్నులు ఉత్పత్తి చేశారు. మొత్తంగా 123 శాతంతో ఉత్పత్తి చేశామన్నారు. 0.51 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.59 లక్షల టన్నుల బొగ్గును రోడ్డు మార్గం ద్వారా, ఆర్‌సీహెచ్‌పీ ద్వారా 2.03 లక్షల టన్నుల బొగ్గు, ఇల్లెందు ఏరియాలో 1.10 లక్షల టన్నుల బొగ్గుతో మొత్తం 3.13 లక్షల టన్నుల బొగ్గును బట్వాడా చేశామన్నారు. వార్షిక బొగ్గు లక్ష్యం 16.97 లక్షల టన్నులకు 19.93 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి 117 శాతంతో అన్ని ఏరియా కంటే ముందంజలో ఉన్నామన్నారు. ఎస్‌వోటూజీఎం బొల్లం వెంకటేశ్వర్లు, ఏజీఎం గిరిధర్‌రావు, అధికారులు నర్సింహారాజు, జీవీ మోహన్‌రావు, రవికుమార్, మధుబాబు, దిలీప్‌కుమార్, శివకుమార్, సాయి స్వరూప్ పాల్గొన్నారు.

యాష్‌పాండ్ పనులు నాణ్యత పూర్తి చేయాలి

పాల్వంచ, అక్టబర్ 1: జెన్‌కో ఆధ్వర్యంలో యాష్‌పాండ్ పెంపుదల పనులను నాణ్యతా ప్రమాణాలతో చేయాలని జెన్‌కో డైరెక్టర్ అజయ్ అధికారులను ఆదేశించారు. పాల్వంచలోని కేటీపీఎస్ ఏడో దశ కర్మాగారం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న యాష్ పాండ్ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏడోదశ సీఈ వెంకటేశ్వరావు, ఎస్ఈ యుగపతి తదితర అధికారులు పాల్గొన్నారు.

భద్రాచలం డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదా

అటానమస్ కమిటీని సన్మానిస్తున్న దృశ్యం

భద్రాచలం, అక్టోబర్ 1 : భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదా కల్పిస్తూ కాకతీయ విశ్వవిద్యాలయం అటానమస్ కమిటీ పత్రాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జాన్‌మిల్టన్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలపాటు గిరిజన ప్రాంతంలో సేవలందిస్తూ జాతీయస్థాయిలో నాక్ బీ ప్లస్ సాధించిన చరిత్ర కళాశాలకు ఉందన్నారు. స్వయం ప్రతిపత్తి హోదా లభించడంతో గిరిజన విద్యార్థులకు మంచి కోర్సులను అందించేందుకు అవకాశం లభించిందన్నారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల విధులపై డాక్యుమెంటరీ

భద్రాచలం, అక్టోబర్ 1 : భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి రోజు పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి విధి నిర్వహణపై మంగళవారం గిరిజన గురుకుల కళాశాలలో విద్యార్థులు డాక్యుమెంటరీ రూపంలో ప్రదర్శనలు ఇచ్చారు. ఐటీసీ వావ్ సంస్థ ఆధ్వర్యంలో డాక్యుమెంటరీ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, డాక్టర్ స్పందన, రమ్య, సౌజన్య, రాజేశ్వరి పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలి

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 1: తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలని తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్ అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన బీఎల్వోల సమావేశంలో ఆయన బీఎల్వోలకు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం బీఎల్వోలకు కిట్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ మధు, బీఎల్వోలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
CHANGE OF NAME
★I,VANDANAPU SRINIVASA RAO CHANGED MY NAME AS VANDANAPU SRINIVAS RAO S/o. VANDANAPU NAGA BHUSHANAM, R/o. H.NO.9-1-110/2, KSP ROAD, PALONCHA- 507115, BK DIST. TG
KMM
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పట్టణ నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఎన్నిక

భద్రాచలం, అక్టోబర్ 1 : భద్రాచలం పట్టణ నాయీబ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. పట్టణ నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా వల్లాజి కుమార స్వామి, ప్రధాన కార్యదర్శిగా సోమనపల్లి నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెలకంటి రఘునాథబాబు, ఉపాధ్యక్షులుగా ఆదిమూలం శ్రీకాంత్, కోశాధికారిగా మాల్వాల శ్రీనివాసు, యలమందల ఉపేందర్, సహాయ కార్యదర్శిగా ఎలమందల ప్రవీణ్, ప్రచార కార్యదర్శిగా కొలిపాక సుబ్బారావు, కండేటి రమేష్, సంయుక్త కార్యదర్శిగా కోండ్రు వెంకటేశ్వర్లు, కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కంగర శ్రీనివాసు, ఎంవెంకటేశ్వర్లు, ఎ.సత్యనారాయణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

విద్యాసంస్థల్లో బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని విద్యాసంస్థల్లో ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ వస్త్రాలు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆడి పాడి సందడి చేశారు. విద్యార్థినులతో కలిసి ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. బతుకమ్మ పండుగ విశిష్టతను గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు.
- నమస్తే నెట్‌వర్క్

మణుగూరు టౌన్ : ఎక్స్‌లెంట్ పాఠశాలలో..

ఆళ్ళపల్లి : మర్కోడు పాఠశాలలో..

పాల్వంచ : కేటీపీఎస్ ఉన్నత పాఠశాలలో..

అశ్వారావుపేటటౌన్ : గౌతమి స్కూల్‌లో..

గుండాల : బతుకమ్మలతో ఉపాధ్యాయులు, విద్యార్థినులు

చర్ల : శ్రీవాణి విద్యానికేతన్‌లో...

చండ్రుగొండ : తిప్పనపల్లి జీపీఎస్ పాఠశాలలో...

ఇల్లెందు రూరల్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

పినపాక : రాధిక హైస్కూల్‌లో..

దమ్మపేట జిల్లా పరిషత్ పాఠశాలలో బతుకమ్మ వేడుకల్లో

టేకులపల్లి : బొమ్మనపల్లి ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మలతో..

అశ్వారావుపేట టౌన్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

మాట్లాడుతున్న వైద్యులు వెంకటప్రకాశ్

చండ్రుగొండ, అక్టోబర్ 1: సీజనల్ వ్యాధుల పట్ల ఆశావర్కర్లు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు వెంకటప్రకాశ్ అన్నారు. మంగళవారం ఆసుపత్రిలో నిర్వహించిన ఆశా డేలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో దోమలు నిల్వ నీటిలో పెరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని, గ్రామస్తులను ఆశాలు అప్రమత్తం చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సహాయకులను నియమించాలి

అశ్వారావుపేట, అక్టోబర్ 1: కేంద్రం తీసుకొచ్చిన డిజిటల్ క్రాప్ సర్వే యాప్ వల్ల పని భారం ఎక్కువ అవుతుందని, తమపై ఉన్న పని వత్తిడిని తగ్గించేలా ప్రభుత్వం సహాయకులను నియమించాలని ఏఈవోలు సతీస్, షకీరా భాను, రవీంద్ర, సూరిబాబు విజ్ఞప్తి చేశారు. తమ సమస్యల పరిష్కారం కోరుతూ మంగళవారం నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. సమస్యలకు పరిష్కార చర్యలు తీసుకోకుంటే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

లడ్డూ కల్తీ దోషులను శిక్షించాలి

అశ్వారావుపేట, అక్టోబర్ 1: తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో లడ్డూ ప్రసాదం కల్తీకి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని అశ్వారావుపేట హిందూ సమాజం బాధ్యులు శీమకుర్తి సుబ్బారావు, పార్వతి, బోగవల్లి ప్రసాద్, కట్రం స్వామి దొర, అంకోలు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయం నుంచి రింగ్ రోడ్డు వరకు ప్రదర్శన నిర్వహించారు. శీమకుర్తి వెంకటేశ్వరరావు, కోరుకొండ రామ్మోహనరావు, సత్యనారాయణ, నాళం సత్యనారాయణ, దూబగుండ్ల శ్రీను, వేముల శ్రీను పాల్గొన్నారు.

భారీగా పెరిగిన ఆయిల్ పాం గెలల ధర

అశ్వారావుపేట, అక్టోబర్ 1: ఆయిల్ పాం గెలల ధర సెప్టెంబర్ నెలకు భారీగా పెరిగింది. ఈ మేరకు మంగళవారం ఆయిల్‌ఫెడ్ అధికారులు పెరిగిన ధరను ప్రకటించారు. ఆగస్టు నెలలో టన్ను గెలల ధర రూ.14,392 ఉండగా సెప్టెంబర్ నెలకు ఏకంగా టన్నుకు రూ.2,651లు పెరిగి రూ.17,043కు చేరింది. సెప్టెంబర్‌లో ఫ్యాక్టరీకి తరలించిన గెలలకు పెరిగిన ధర వర్తిస్తుందని ఆయిల్‌ఫెడ్ డివిజనల్ ఆఫీసర్ ఆకుల బాలకృష్ణ తెలిపారు.

వరద బాధితులకు చెక్కుల పంపిణీ

సారపాక, అక్టోబర్ 1 : మండలంలో ఇటీవల వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన 17 కుటుంబాలకు రూ.15 లక్షల 39వేల చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. మోరంపల్లి బంజర రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బాధితులకు చెక్కులను అందజేశారు.

శ్రావణికి మూడు సర్కారీ కొలువులు

కోనేసి శ్రావణి

అశ్వారావుపేట, అక్టోబర్ 1: పట్టుదల, శ్రమ, అంకితభావంతో అశ్వారావుపేటకు చెందిన యువతి ఒకే డీఎస్సీలో మూడు కొలువులు సాధించింది. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని షిర్డీ సాయినగర్‌కు చెందిన డిస్కం లైన్ ఇన్‌స్పెక్టర్ కొణిసి మధుసూదన్‌రావు 2011లో అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు. మొదటి కుమార్తె కొణిసి స్రవంతికి అప్పటి ప్రభుత్వం తండ్రి ఉద్యోగాన్ని డిస్కం శాఖలోనే ఇచ్చింది. రెండో కుమార్తె శ్రావణి సోమవారం విడుదలైన డీఎస్సీలో మూడు ఉద్యోగాలు సాధించింది. స్పెషల్ డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌గా రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. స్పెషల్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం, డీఎస్సీ ఎస్ఏ ఫిజికల్ సైన్స్‌లో ఖమ్మం జిల్లా స్థాయి మూడో స్థానంలో నిలిచింది. మూడో కుమార్తె హరిణి బీటెక్ పూర్తి చేసి ప్రస్తుతం బీఈడీ విద్యనభ్యసిస్తుంది. మూడు కలువులు సాధించిన శ్రావణిని మంగళవారరం డిస్కం ఉద్యోగులు అభినందించారు.

పట్టణ యువతికి 5వ ర్యాంక్

యామిని

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 1: పట్టణానికి చెందిన యువతికి ఎస్‌జిటి(సెకండరీ గ్రేడ్ టీచర్) ఫలితాల్లో జిల్లా 5వ ర్యాంక్ సాధించింది. మంగళవారం ఆరేపల్లి యామినీదేవిని కుటుంబ సభ్యులతో పాటు పలువురు అభినందించారు.

నేటి నుంచి డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 1: డీఎస్సీ -2024 పలితాల్లో 1:3 నిష్పత్తిలో ఎంపికైన అభ్యర్థులకు నేటి నుంచి ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టాపీస్ సెంటర్లోని సింగరేణి ఉన్నత పాఠశాలలో 2-10-2024 నుంచి 5-10-2024 వరకు ప్రతిరోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ధ్రువపత్రాల పరశీలనకు అభ్యర్థులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఎకో బ్రిక్స్ తయారీలో దీప్తికి ప్రథమ స్థానం

కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న దీప్తి

టేకులపల్లి, అక్టోబర్ 1: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో టేకులపల్లి పంచాయతీ సెక్రటరీ వి దీప్తి ప్రథమ స్థానం లభించింది. టేకులపల్లి పంచాయతీలో ప్లాస్టిక్ నివారణలో భాగంగా ఎకో బ్రిక్స్ తయారుచేసి జిల్లాకు ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా మంగళవారం ఐడీవోసీలో జిల్లా స్థాయి ఎకోబ్రిక్స్ తయారీ విజేతలకు కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డీఆర్డీవో విద్యాచందన, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

సారపాకలో పారిశుధ్య పనులు

సారపాక, అక్టోబర్ 1 : ఐటీసీ బంగారు భవిష్యత్తు, సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం సారపాక గ్రామంలో ఫారెస్టు బయోడైవర్సిటీ ప్రాంగణంలో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి మహేష్, ఐటీసీ మేనేజరు జయప్రకాష్, చెంగల్‌రావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమికి ట్రంచ్

సారపాక, అక్టోబర్ 1 : సారపాక గ్రామంలోని భాస్కర్‌నగర్‌లో ప్రభుత్వ భూమికి మంగళవారం రెవెన్యూ అధికారులు ట్రంచ్ కొట్టించారు. తహసీల్దారు ఆదేశాల మేరకు 262 సర్వే నెంబర్‌లోని ఏడు ఎకరాల భూమి చుట్టూ ట్రెంచ్ కొట్టించారు.

స్టాల్స్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

మణుగూరు టౌన్, అక్టోబర్ 1 : పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో అక్టోబర్ 12వ తేదీన దసరా సంబురాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్టాల్స్ ఏర్పాటు చేసుకునేందుకు వ్యాపార సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీజీఎం(పర్సనల్) సలగల రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు ఏరియాలోని ఆసక్తి గల వ్యాపారులు 10వ తేదీ సాయంత్రం 5గంటలలోగా పూర్తి వివరాలతో దరఖాస్తులను జీఎం కార్యాలయంలో అందించాలని కోరారు. ఆసక్తిగల వారు 7075972531, 8332975284 నంబర్లను సంప్రదించాలన్నారు.

నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైన ఏఈవోలు

చండ్రుగొండ, అక్టోబర్1: కేంద్రం తీసుకువచ్చిన డిజిటల్ క్రాప్ సర్వే క్లస్టర్ విధనానికి వ్యతిరేకంగా మంగళవారం మండలంలోని ఏఈవో(వ్యవసాయశాఖ విస్తర్ణాధికారులు)లు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఈవోలు మాట్లాడుతూ.. డిజిటల్ క్రాప్ సర్వే ఏఈవోలు చేయడం కష్టతరంగా ఉందని, ఈ సర్వే కోసం తాత్కలిక వ్యక్తులను నియమించాలన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని ఏఈఓలు ప్రభుత్వాన్ని కోరారు.

కార్మిక, ఉద్యోగుల సమస్యలపై వినతి

జెన్కో డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మిక సంఘ నాయకులు

పాల్వంచ, అక్టోబర్ 1: టీజీ జెన్కోలో పనిచేస్తున్న కార్మిక, ఉద్యోగుల సమస్యలపై పాల్వంచలోని కేటీపీఎస్‌కు మంగళవారం వచ్చిన టీజీ జెన్కో డైరెక్టర్ (సివిల్/హెచ్ఆర్) అజయ్‌ను రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (టీఆర్వీకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. రాసూరి శ్రీనివాస్, ధర్మపురి నాగేశ్వరరావు, తోట అనిల్, బొల్లి వెంకటరమణ, తోట కోటేశ్వరరావు, ముత్యాల రాంబాబు, అచ్చ కోటి లింగం, కురిమెల్ల రవికుమార్, సుభాని, విజయ్ శంకర్ పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్స్ పట్టివేత

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 1: రూ.4 వేల విలువ గల నిషేధిత గుట్కా ప్యాకెట్స్‌ను మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై చంద్రశేఖర్ కథనం మేరకు.. సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లికి చెందిన దోసపాటి మురళీకృష్ణ నిషేధిత గుట్కా ప్యాకెట్స్‌ను షాపులకు విక్రయిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదా

పాల్వంచ రూరల్, అక్టోబర్ 1: మండలంలోని లక్ష్మీదేవిపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదా లభించింది. ఈ మేరకు మంగళవారం కాకతీయ యూనివర్సిటీ డీన్ వి.రామచంద్రన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మకు వరంగల్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో హోదా పత్రాలను అందజేశారు. జె.మాధవి, డాక్టర్ వెంకటేశ్వర్లు, అరుణకుమారి, డి.రమేష్, వేముల కామేశ్వరావు, కొండలరావు, స్వరూపారాణి, పారిల్లి శ్రీనివాస్, కోటగిరి రాంబాబు, శ్రీనివాస్, ఎన్ శ్రీదేవి, విమల, దీపిక, ఖాన్, రమేష్, సత్యనారాయణ, ధర్మయ్య, పవన్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులపై అలసత్వం వద్దు

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న ఎస్‌వోటూ జీఎం

రామవరం, అక్టోబర్ 1: పారిశుధ్య విషయంలో అలసత్వం వహించవద్దని కొత్తగూడెం ఏరియా ఎస్‌వోటూ జీఎం కోటిరెడ్డి అన్నారు. మంగళవారం ఏరియాలోని కాలనీల్లో పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. పారిశుధ్య చర్యలపై సివిల్ అధికారులకు పలు సూచనలను, సలహాలు చేశారు. వీరి వెంట పర్సనల్ మేనేజర్ శివకేషవరావు, ఎస్ఈ అచ్చుతరామయ్య, సూపర్‌వైజర్ కళ్యాణ్, ఎన్విరాల్‌మెంట్ మేనేజర్ తోట సత్యనారాయణ ఉన్నారు.

సృజనాత్మకతతో స్వయం ఉపాధి

కలెక్టర్ నుంచి బహుమతి అందుకుంటున్న విద్యార్థులు

రామవరం, అక్టోబర్ 1: కలెక్టర్ కార్యాలయంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని సాయి హరిత వ్యర్థాలతో ఫ్లోర్ మ్యాట్, విద్యార్థి పాసి అజయ్ అయిల్ టిన్‌లతో డస్ట్ బిన్‌లను తయారు చేశారు. సాయి హరిత తయారు చేసిన ఫ్లోర్ మ్యాట్‌కు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతిని కలెక్టర్ చేతులమీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో గైడ్ టీచర్‌గా బి.నగేష్, మధుసూదన్‌రావు ఉన్నారు.

పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాలి : ఎంపీడీవో

మాట్లాడుతున్న ఎంపీడీవో ధన్‌సింగ్

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 1: ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలు నిర్వహించాలని ఎంపీడీవో ధన్‌సింగ్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీల కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఉపయోగపడే పనులను చేపట్టాలన్నారు. సమావేశంలో ఎంపీవో చిరంజీవి, ఏపీవో శంకర్, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 1: మండల పరిధిలోని ఎంపీపీఎస్ ధనియాలపాడు గ్రామంలో స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పాయం సర్వేశ్వరరావు బదిలీపై వెళ్తన్న సందర్భంగా మంగళవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు శాలువా కప్పి సత్కరించారు. లక్ష్మీనారాయణ, ముత్తమ్మ, పటేల్, సనప నరసయ్య, ఈసం సోమయ్య, సనప సురేష్, బాబు, సనప గోవిందు, కుంజా శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహాన్నిస్తున్న చేనేత ఫౌండేషన్

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 1: విద్యార్థులకు ఎన్నో రకాలుగా ఉపయోగపడే వస్తువులు, సామగ్రి అందజేస్తూ చేనేత ఫౌండేషన్ వారు ఎన్నో సేవలందిస్తున్నారని కొమరారం పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ పాఠశాలలకు చేనేత ఫౌండేషన్ సభ్యులు నోట్ బుక్స్, టీవీలు, బ్యాగులను అందజేశారు. అంజమ్మ, దొడ్డపనేని సీతారామయ్య, చంద్రకాని నవీన్ యాదవ్, భూక్యా సత్తులాల్, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు పెద్దమ్మతల్లి ఆలయం ముస్తాబు

పాల్వంచ రూరల్, అక్టోబర్ 1: మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్న దసరా ఉత్సవాలకు పెద్దమ్మతల్లి ఆలయం ముస్తాబైంది. ఆలయ అధికారులు ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు. 3వ తేదీన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దంపతులు కలశ పూజ చేసి ఉత్సవాలు ప్రారంభిస్తారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఈవో రజనీకుమారి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

రేపటి నుంచి దేవీ నవరాత్రులు

దమ్మపేట రూరల్, అక్టోబర్ 2: రేపటి నుంచి దేవీ నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. నవరాత్రులకు దమ్మపేటతో పాటు పలు గ్రామాల్లో కనకదుర్గ అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు అనిన ఏర్పాట్లు పూర్తి చేశారు. నవరాతుల ఉత్సవాల్లో కుంకుమ పూజతో పలు ప్రత్యేక పూజలు చేయనున్నారు.

రోల్ ప్లే పోటీల్లో ద్వితీయ స్థానం

విజేతలతో ఉపాధ్యాయులు

టేకులపల్లి, అక్టోబర్ 1: విద్యాశాఖ ఎస్‌పీడీ ఆదేశాల మేరకు నిర్వహించిన జిల్లా స్థాయి రోల్ ప్లే పోటీల్లో టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. మంగళవారం విజేతలను పాఠశాల హెచ్ఎం ఎం.శ్రీనివాస్, మండల విద్యాశాఖాధికారి జగన్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ప